www.samasamajam.in
RNI NO: TELTEL/2016/73311
SAMA SAMAJAM TELUGU DAILY

హైదరాబాద్ కేంద్రంగా పత్రికలను నడుపుతున్న ఎడిటర్స్‌కు హైదరాబాద్‌లోనే ఇండ్ల స్థలాలు ఇవ్వాలని వినతి



# సమ సమాజం

ప్రశ్నించే అక్షరం... ప్రజలకోసం...
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : పృద్వీరాజ్. జి
9581442622

గురు వారం
09-02-2023
సంపుటి - 08,
సంచిక-254
పేజీలు - 4
వెల రూ. 5/-
Telangana
Andhra Pradesh

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole


# కస్టమర్లకు ఆర్‌బిఐ షాక్

25 బేసిక్ పాయింట్లు పెరిగిన రెపోరేటు

రుణగ్రహీతలకు మరింత భారం కానున్న రుణాలు

పెరగనున్న గృహరుణాల ఇఎంఐలు

**ముంబై,ఫిబ్రవరి8(సమసమాజం):** ఆర్‌బిఐ మరోమారు షాక్ ఇచ్చింది. రెపోరేటు పెంచుతున్నట్లు ప్రకటించింది. దీంతో రుణదాతలకు భారం కాబోతున్నది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మూడు రోజుల పాటు మానిటరీ పాలసీ కమిటీ సమావేశం జరుగుతోంది. బుధవారం మూడో రోజు సమావేశం కొనసాగింది. ఈ సందర్భంగా రెపోరేటు పెంచుతున్నట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ప్రకటించారు. 25 బేసిస్ పాయింట్లు పెంచు తున్నట్లు స్పష్టం చేశారు. 6.25 నుంచి 6.50 శాతానికి రెపోరేటును పెంచింది. 2023 ఏప్రిల్-జూన్ జీడీపీ వృద్ధి రేటు 7.8 శాతంగా అంచనా. ఈ రెపోరేటు పెరగడం వల్ల బ్యాంకు రుణాలపై వడ్డీ రేట్లు పెరగనున్నాయి. ఆర్‌బీఐ వద్ద బ్యాంకులు రుణాలు తీసుకుంటాయి. అలా బ్యాంకులు ఆర్‌బీఐ వద్ద రుణాలు తీసుకున్నపుడు వసూలు చేసే రేటును రేపో రేటు అంటారు. దీనిని స్వల్పకాలిక వడ్డీ రేటు అని కూడా అంటారు. స్వల్ప కాలికంగా దేశంలో ఆర్థిక పరిస్థితి ఎలా ఉంటుందన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ రేపో రేటును నిర్ణయిస్తారు. రెపో రేటునను తగ్గిస్తే బ్యాంకులకు తక్కువకే రుణాలు వస్తాయి. ఈ



3వ పేజీలో...

# హైకోర్టులో మరోమారు సర్కార్‌కు ఎదురుదెబ్బ

సీబిఐకి కేసు అప్పగింతలో స్టేకు నిరాకరణ

హైదరాబాద్,ఫిబ్రవరి8(సమసమాజం): ఫాం హౌస్ కేసులో తెలంగాణ ప్రభుత్వానికి మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. కేసును సీబీఐకు అప్పగిస్తూ ఇచ్చిన తీర్పుపై స్టే ఇవ్వాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారణకు స్వీకరించలేమని సింగిల్ జడ్జి బెంచ్ స్పష్టం చేసింది. తీర్పుపై 3 వారాలు స్టే కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. సింగిల్ బెంచ్ ఉత్తర్వులతో ఫాం హౌస్ కేసులో సీబీఐ విచారణకు అడ్డంకులు తొలగిపోయాయి. ఈ కేసుకు సంబంధించిన ఫైల్స్ అప్పగించాలని సీబీఐ మంగళవారమే లేఖ రాసింది. అవి అందిన వెంటనే సీబీఐ అధికారులు కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించే అవకాశముంది. ఎమ్మెల్యేల



3వ పేజీలో...

## ఉద్యమకారులకే ప్రవేశం లేని ప్రగతిభవన్

మంత్రివర్గంలో 90శాతం మంది తెలంగాణ వ్యతిరేకులే

కెసిఆర్ భూతం లాంటి వాడ..పట్టి సీసాలో బంధించాల్సిందే

ప్రగతిభవన్‌పై వ్యాఖ్యలను సమర్థించుకున్న రేవంత్ రెడ్డి



**మహబూబాబాద్,ఫిబ్రవరి8(సమసమాజం):** ప్రగతిభవన్‌ను కూల్చివేయాలన్న తన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేయడంపై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి స్పందించారు. నేను కేసులకు భయపడను.. నాకు కేసులు కొత్త కాదు. కేసీఆర్ భూతం లాంటివారు... పట్టి సీసాలో బంధించాలి.... లేకపోతే తట్టుకోలేం అంటూ రేవంత్ వ్యాఖ్యానించారు. కేసీఆర్ వ్యతిరేక శక్తులన్నీ కాంగ్రెస్‌కు సపోర్టు చేయాలని పిలుపునిచ్చారు. అమరవీరుల కుటుంబాలకు అనమతి లేని ప్రగతిభవన్ ఎందుకని మరోసారి నిలదీశారు. కేసీఆర్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని జోస్యం చెప్పారు. తెలంగాణ ద్రోహులకే మంత్రివర్గంలో 90 శాతం పదవులు అప్పుజెప్పారని రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సిద్ధాంతం మంచిదే అని... ఆయన ఎంచుకున్న బీజేపీ విధానం సరైంది కాదన్నారు. పొంగులేటి కాంగ్రెస్‌లోకి వస్తే

3వ పేజీలో...

# లెటర్ తప్పా ! మీరు తప్పా ! మేము తప్పా !

తెలంగాణ ఎడిటర్స్, సంపాదకుల మీటింగ్‌కు హాజరై సలహాలు సూచనలు ఇవ్వాలని లేఖ విడుదల చేసిన తెలంగాణ మీడియా అకాడమీ

మీది ఈనాడా, ఆంధ్రజ్యోతా... మిమ్ములను ఎవడు పిలిచిండు అంటూ ఎడిటర్‌పై ఆగ్రహించిన ఛైర్మన్ అల్లం నారాయణ

## మీడియా అకాడమీ ఛైర్మన్ తీరుతో ప్రభుత్వానికి చెడ్డపేరు !

- మంత్రి కేటీఆర్ చొరువతో జర్నలిస్టుల ఇండ్ల స్థలాల మీటింగ్
- తెలంగాణ సంపాదకులకు అవమానం
- కార్పోరేట్ మీడియాతో మీటింగ్
- మీకు మరోమారు మీటింగ్ పెడతామంటూ తెలంగాణ సంపాదకులకు మొండి చెయ్యి చూపే కుట్ర
- సూచన చేసేందుకు వెళ్లిన సమసమాజం పత్రిక ఎడిటర్
- నిన్నెవ్వడు పిలిచాడని మిడియా ఛైర్మన్ ఆగ్రహం
- తెలంగాణ పత్రికల ఎడిటర్స్, సంపాదకులతో మీటింగ్ ఏర్పాటు చేయాలని డిమాండ్

ఎడిటర్స్‌కు లేఖ పంపింది నిజమే, మీటింగ్ పెట్టింది నిజమే కాని ఆ మీటింగ్ కార్పోరేట్ వ్యవస్థలో పని చేస్తున్న జర్నలిస్టులకు మాత్రమేనని అర్థం చేసుకోవాలంట. లేఖ ప్రకారం సలహాలు, సూచనలు ఇచ్చేందుకు తెలంగాణలో ఉన్న అందరు ఎడిటర్స్ హాజరు కావచ్చు. కాని ఇక్కడ ట్విస్ట్ ఏమిటంటే ఎవరైతే హాజరు కావాలో వారికే ఈ లెటర్ ఫార్వడ్ చేశారంట. ఇంత వరకు భాగానే ఉంది. కాని సంబంధిత లెటర్ తెలంగాణలో ఉన్న పత్రికా ఎడిటర్స్ అందరికి అందాలి కదా. ఆ లేఖ సారాంశం కూడా అందరి సలహాలు, సూచనలు సేకరించాలనే. కాని అలా చేయకుండా కొందరికే పరిమితం చేసి ఆ మీటింగ్‌ను మ.మా.. అనిపించారు. అప్పటికి అక్కడే ఉన్న సమసమాజం పత్రిక ఎడిటర్ తమ సలహాలు, సూచనలు చేసేందుకు మైక్ పట్టుకొని మాట్లాడేందుకు ప్రయత్నించగా మీరు మాట్లాడవద్దు అని, మేయిన్ స్ట్రీమ్ మీడియా మాత్రమే మాట్లాడాలని నిలువరించారు. మీకు మరో రోజు మీటింగ్‌కు పిలుస్తామని ఛైర్మన్ తెలిపారు. ఇదే అంశాన్ని ఫోన్ ద్వారా మరో మారు అంశాన్ని లేవనెత్తగా ఆగ్రహించిన ప్రెస్ అకాడమీ ఛైర్మన్ నివెవ్వరు రమ్మన్నరు అని ఆగ్రహించారు. మీము తెలంగాణ ఎడిటర్స్‌మే కదా ! ఎడిటర్స్ మీటింగే కదా అని ప్రశ్నించడంతో మాటను దాటవేశారు.

మంత్రి కేటీఆర్ చొరువతో తెలంగాణలో ఉన్న జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలను ఇవ్వాలని పూనుకున్నారు. ఇది మంచి పరిణామం. కాని వారి నిబద్ధతకు మచ్చతెచ్చేలా ఉన్న మీడియా అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ వ్యవహారం వివాదర్పదంగా మారుతుంది.

**హైదరాబాద్, ఫిబ్రవరి 8 (సమసమాజం):** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో పని చేస్తున్న జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు తెలంగాణ మంత్రి కేటీఆర్ సుముఖంగా ఉన్నారు. ఈ క్రమంలో బుధవారం ఐ అండ్ పీఆర్ భవనంలో సమావేశమై మీడియా అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ, ఎడిటర్స్ / బ్యూరో

3వ పేజీలో...




3వ పేజీలో...

# ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా పాలన

బడ్జెట్ కేటాయింపుల్లో అంతా మాయ

బడ్జెట్ అంచనాల్లో 70 కోట్లకు అందని లెక్కలు

బడ్జెట్ చర్చలో దుయ్యబట్టిన సిఎల్పీ నేత భట్టి



**హైదరాబాద్,ఫిబ్రవరి8(సమసమాజం):**ప్రజల ఆకాంక్షల మేరకు ఏర్పడిన రాష్ట్రంలో పాలన ఆగమైందని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. తలసరి ఆదాయం పెరిగిందని ప్రభుత్వం.. రూ.5 లక్షల కోట్ల అప్పులు ఎందుకయ్యాయో చెప్పాలని నిలదీశారు. బడ్జెట్‌పై

3లో

## మొదలైన అసెంబ్లీ సమావేశాలు

మరణించిన సభ్యులకు సభ సంతాపం

హోమ్ సైన్స్ కోర్స్ కమ్యూనిటీ సైన్స్‌గా మార్పు

బడ్జెట్‌పై చర్చను ప్రారంభించిన అక్బరుద్దీన్



**హైదరాబాద్,ఫిబ్రవరి8(సమసమాజం):** అసెంబ్లీ ఉభయ సభలు బుధవారం ఉదయం ప్రారంభమయ్యాయి. నాలుగో రోజు శాసనసభ, శాసన మండలిలో బడ్జెట్‌పై సాధారణ చర్చ చేపట్టారు. అనంతరం మంత్రి హరీశ్ రావు సమాధానం ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలో శాసనసభలో ప్రశ్నోత్తరాలను రద్దుచేశారు. నేరుగా బడ్జెట్‌పై చర్చను ప్రారంభించారు. కాగా, మాజీ శాసనసభ్యులు వెలిచాల

3లో

# అన్నిరంగాల్లోనూ బిజెపి వైఫల్యం

## సబ్ కా సాథ్ అంటూ టోపీ పెట్టారు

- నల్లధనం అరికట్టడంలోనూ విఫలం
- దేశ ఆర్థిక వ్యవస్థ చితికిపోయేలా చేశారు
- అదానీ ఆస్తులను పెంచడంలో మాత్రం విజయం
- అసెంబ్లీ వేదికగా బిజెపిని చెండాడిని హరీష్ రావు
- అభివృద్ధి కళ్లకు కనబడడం లేదా?
- అన్ని రంగాల్లో ఆదర్శంగా రాష్ట్రం
- ప్రతి ఒక్కరి అభివృద్దిని కాంక్షించేలా పథకాలు
- ఒక్క మంచిపని కూడా ప్రతిపక్షాలు కనబడ లేదా
- బడ్జెట్‌లో సింహభాగం పేదలు,బడుగులకే కేటాయింపు
- అసెంబ్లీలో బడ్జెట్ సమాధానంలో హరీష్ రావు
- యధావిధిగా డబుల్ ఇళ్ల పథకం
- ఉస్మానియాను నిర్మించి తీరుతాం
- యునానీ ఆస్పత్రిని అభివృద్ధి చేస్తాం
- అసెంబ్లీలో బడ్జెట్‌కు సమాధానంగా హరీష్ రావు
- రాజకీయాలు మాకో టాస్క్
- లక్ష్యం కోసం పట్టుదలతో పనిచేస్తాం
- మానవీయ కోణంలో పనులు చేపడతాం
- మిషన్ భగీరథతో ఇంటింటికీ నీరు ఇచ్చాం
- హర్‌ఘర్ జల్ అన్న కేంద్రం పట్టించుకోవడం లేదు
- అసెంబ్లీలో పలు అంశాలను వివరించిన హరీష్ రావు



**హైదరాబాద్,ఫిబ్రవరి8(సమసమాజం):** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అన్నిరంగాల్లో ఘోరంగా విఫలమైందని ఆర్థిక మంత్రి హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఏ ఒక్క రంగంలోనూ పురోగతి లేదని, ఇచ్చిన హామీలను బుట్టదాఖలు చేశారని, విభజన హామీలను తుంగలో తొక్కారని మండిపడ్డారు. శాసనసభలోబడ్జెట్‌కు సమాధానంగా మాట్లాడిన సందర్భంగా హరీశ్‌రావు బీజేపీని దుయ్యబట్టారు. గతంలో బడ్జెట్లను ప్రవేశపెట్టేటప్పుడు ఒక దశ దిశ ఉండేది. ఆర్థిక సర్వేలకు దగ్గరగా కేంద్ర బడ్జెట్ ఉండేదన్నారు. దానికి తగినట్టు దేశ ప్రగతి కూడా ఉండేదన్నారు. కానీ బీజేపీ అధికారంలోకి వచ్చిన తొమ్మిదేండ్లలో బడ్జెట్ లో చెప్పేది ఒకటి, ఆచరణలో చేసేది మరొకటి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. మోదీ మొదటి బడ్జెట్ లో చెప్పిన థీమ్ సబ్ కా సాత్.. సబ్ కా వికాస్. కానీ ఆ ఏడాదంతా మాబ్ లించింగ్‌లు

3లో

# ప్రధాని మోడీ మౌనిబాబా

రాజ్యసభలో ఖర్గే ఘాటు వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8(సమసమాజం):** రాజ్యసభలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని మోడీపై చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా మాట్లాడిన ఖర్గే.. అదానీ విషయంలో రచ్చ జరుగుతున్నా ప్రధాని పెదవి విప్పకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇతరుల విషయంలో జాగ్రత్తగా ఉండే ప్రధాని పారిశ్రామికవేత్తల విషయంలో ఎందుకుండరని ప్రశ్నించారు. విద్వేషాలు రెచ్చగొట్టే నేతల పట్ల ప్రధాని మోడీ కటువుగా ఉంటే టికెట్ వస్తుందో రాదోనని భయపడుతారని, కానీ ప్రధాని మాత్రం ఏమీ మాట్లాడకుండా

3లో

## సంపాదకీయం

# వ్యవసాయ ఆధారిత బడ్జెట్ రావాల్సిందే !

దేశంలో ఆహారధాన్యాల సేకరణ,వ్యవసాయ విధానంలో మార్పులు రానంత వరకు ..వాటి ధరలు అనూహ్యంగా పెరుగుతూనే ఉంటాయి. వ్యవసాయ, అనుబంధ రంగాలను బలోపేతం చేయడంతో పాటు, ఆహారధాన్యాల దిగుమతులను పూర్తిగా తగ్గించుకోవాల్సిన అవసరాన్ని ప్రభుత్వాలు గుర్తించడం లేదు. అందుకే ఎంతగా శ్రమించినా రైతులకు మాత్రం గిట్టుబాటు ధరలు దక్కవు. ఇప్పుడు జరుగుతున్నది కూడా అదే. కార్పోరేట్ దిగ్గజాలకు ఇస్తున్న ప్రాధాన్యం మన దేశంలో రైతులకు ఇవ్వడం లేదు. ఆదానీ, అంబానీలకు మద్దతు ఉన్నంత మాత్రాన దేశం అభివృద్ధి చెందదు. సామాన్య రైతులను ఆధారం చేసుకుని మన విధానాలు మార్చుకోవాలి. దేశానికి అన్నం పెడుతున్న రైతన్నలు ఎప్పుడూ మోసోపోతూనే ఉన్నారు. ఈ పరిస్థితి మారాల్సి ఉంది. సాగు చట్టాలను రద్దు చేసుకున్నట్లు ప్రకటించినా..రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకో లేదు. నిర్మలాసీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో వ్యవసాయ రంగం, అనుబంధ రంగాలను పైకి తీసుకుని వచ్చే ప్రయత్నాలు చేయలేదు. నిజానికి ఈ రెండు రంగాలను బలోపేతం చేస్తే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కాగలదు. అలాగే దేశీయంగా వ్యవసాయ ఉత్పత్తులకు ప్రాధాన్యం పెరగాలి. వ్యవసాయ దిగుమతులను తగ్గించుకుంటే తప్ప ఇది సాధ్యం కాదు. గోదాముల్లో పేరుకు పోతున్న ధాన్యం ప్రజలకు అందడం లేదు. దేశంలో నేటికీ పేదప్రజలు ఆకలితో అలమటిస్తున్న దుర్భర పరిస్థితులు దాపురించాయి. వాళ్ళ దగ్గర కొనుగోలుశక్తి లేకపోవడమే దీనికి కారణం. వీరంతా తమ ఆరోగ్య సంరక్షణకి, గృహ వసతికి, బిడ్డల చదువులకు నిరంతరం పోరాడుతూనే ఉన్నారు. అంటే ఈ రంగాలను కూడా పేదలకు చేరువ చేయాల్సిన అవసరం ఉంది. ఆర్థిక వ్యవస్థలో వినిమయాన్ని పెంపొం దించడం జరగాలంటే ప్రజాసంక్షేమ రంగాల్లో కేటాయింపులను పెంచాలి. దేశంలో ఎఫ్‌సిఐ వద్ద ఆహార ధాన్యాల నిల్వలు అలాగే పడివున్నాయి. కానీ ప్రజల కొనుగోలుశక్తి లేకపోవడంతో అధిక ధరలు దాడి చేస్తున్నాయి. నిజానికి సంక్షేమానికి కేటాయింపులు పెంచాలి. కాని బడ్జెట్‌లో సంక్షేమ రంగాలకు గతంలో ఉన్న కేటాయింపులకు సైతం కోతలు పెట్టింది. తలసరి వాస్తవ వినిమయంలో పెరుగుదల 5శాతం కన్నా తక్కువగానే ఉంది. ఇది జిడిపి వృద్ధి రేటు కన్నా తక్కువ. ఉపాధి హామీ పథకానికి కేటాయింపులను రూ.60వేల కోట్లకు తగ్గించడం ద్వారా గ్రామాల్లో పనులను నియంత్రించబోతున్నారు. దీంతో ప్రజలకు ద్రవ్యవినిమయం కాకుండా పోతున్నది. దశాబ్దం క్రితం ఈ పథకాన్ని తీసుకొచ్చినప్పుడు ఆ పథకానికి కేటాయించినది రూ.1,12,000 కోట్లు! దీనిని బట్టి ఈ పథకాన్నే మొత్తంగా ఎత్తేయాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం వ్యవహరిస్తోందని స్పష్టం ఔతోందన్న విమర్శలు ఉన్నాయి. దేశంలో 81 కోట్లమందికి నెలకు 5 కిలోల చొప్పున ఆహారధాన్యాలను ఉచితంగా అందిస్తున్నట్లు ప్రభుత్వం చాలా గొప్పగా ప్రచారం చేసుకుం టోంది. కాని గత బడ్జెట్‌తో పోల్చితే ఈ సారి ఆహార సబ్సిడీకి కేటాయింపుల్లో 31 శాతం తగ్గించారు. అలా తగ్గించినదాంట్లో 5 కిలోల ఉచిత ఆహార ధాన్యాలను అందించడం అంటే తక్కిన పేదలకు అందాల్సిన ఆహార సబ్సిడీలో మరింత ఎక్కువగా కోత పెట్టడమే కాగలదు. విద్య, వైద్యం రంగాలకు కేటాయింపుల్లో నామమాత్రపు పెరుగుదల చూపించారు. కాని పెరుగుతున్న ద్రవ్యోల్బణం ఫలితంగా ఈ రంగాలు వాస్తవం గా గతం కన్నా తక్కువ కేటాయింపులనే పొంద నున్నాయి. ఉత్పత్తి సామర్థ్యాన్ని పూర్తిగా ఉపయోగించుకోవడం కాని, మౌలిక వసతులను సంపూర్ణంగా ఉపయోగించుకోగలగడం కాని జరగడం లేదు. ఫలితంగా ఆర్థిక వ్యవస్థ కోలుకోవడం లేదు. పైగా దేశ ఆర్థిక వ్యవస్థ మనుగడ కూడా ప్రమాదంలో పడిపోతుంది. సామాన్య ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడనంత కాలం ఆర్థిక వ్యవస్త చితికి పోతూనే

ఉంటుంది. ప్రజల కొనుగోలుశక్తి పెరగనంత కాలం ఈ పరిస్థితి తప్పదు. ప్పుడు ఈ ఆర్థికవృద్ధి లక్ష్యానికే అర్థం లేకుండా పోతుంది. ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు కేటాయింపుల్లో కోత పడిందో, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ప్రజాసంక్షేమం విషయంలో వెనకాడతాయి. ఆర్థిక వసరులను ఈ విధంగా కావాలనే కేంద్రం చేతుల్లో మరింత ఎక్కువగా ఉంచుకోవడం ద్వారా ఫెడరల్ వ్యవస్థను కేంద్రం మరింత బలహీనపరుస్తోంది. ప్రజా సంక్షేమానికి ఖర్చు చేయడం వలన నేరుగా శ్రామిక ప్రజలు లబ్ది పొందుతారు. ప్రజా సంక్షేమానికి చేసే ఖర్చు ఆర్థిక వ్యవస్థ మీద చేసిన ఖర్చుకి మించి కొన్ని రెట్టు ఎక్కువ ప్రభావాన్ని చూపిస్తుంది. అదే పెట్టుబడి వ్యయం మీద ఖర్చు చేస్తే ఆ విధమైన ప్రభావం ఉండదు. అంటే పెట్టుబడి వ్యయం మీద ఖర్చు పెంచడం కన్నా సంక్షేమం మీద ఖర్చు పెంచితే ప్రత్యక్షంగా కాని, పరోక్షంగా కాని ఎక్కువ ఉపాధి కల్పన జరుగుతుంది. పెట్టుబడి వ్యయం కోసం కేటాయించిన దాంట్లో ఎక్కువభాగం యంత్రాల, టెక్నాలజీల కొనుగోళ్ళ కోసం విదేశాలకు తరలిపోతుంది. ఆ మేరకు ఉపాధి కల్పన జరగకుండా పోతోంది. అందుచేత పెట్టుబడి వ్యయాన్ని పెంచినంత మాత్రాన దేశంలో ఉపాధి కల్పన జరిగిపోతుందని అనుకోరాదు. దేశీయంగా ఆ పెట్టుబడి వ్యయాన్ని వినియోగించగలిగిన పరిస్థితి ఉంటే మనదేశంలో ఉపాధి కల్పన పెరుగుతుంది. అంతేకాని విదేశీ దిగుమతులకోసం పెట్టుబడి వ్యయాన్ని ఎక్కువ కేటాయిస్తే ఉపాధి అదనంగా పెరిగేది చాలా స్వల్పమే. నిజంగా ఉపాధి కల్పనను పెంచాలని అనుకుంటే విదేశీ దిగుమతుల నుండి దేశీయ ఉత్పత్తులకు మరింత ఎక్కువ రక్షణ కల్పించాలి. బడ్జెట్‌లో పెట్టుబడి వ్యయాన్ని బాగా పెంచినందువలన దిగుమతులు పెరుగుతాయి. దాని ఫలితంగా విదేశీ చెల్లింపుల ఖాతాలో లోటు మరింత పెరుగుతుంది. మన రూపాయి విలువను ఎంత తగ్గించినా, ప్రపంచ వ్యాప్త ఆర్థిక మాంద్యం కారణంగా ఎగుమతులలో వృద్ధి లేదు. ప్రజల కొనుగోలు శక్తిని పెంచేలా కార్యాచరణ జరగాలి. గ్రామాల్లో ఆర్థిక కార్యకాలపాలకు ప్రాధాన్యం పెరగాలి. అలా జరగాలంటే వ్యవసాయం, అనుబంధ రంగాలను ఆదుకోవాలి.

పృధ్విరాజ్ గోసుకొండ
ఎడిటర్

# ప్రబల ఆర్థిక కేంద్రంగా భారత్

- ఐదో అతిపెద్ద ఆర్థికశక్తిగా ఎదిగాం
- జీ20 సదస్సును నిర్వహించే స్థాయికి చేరాం
- డిజిటల్ ఇండియాను చూసి ప్రపంచ దేశాలు ఆశ్చర్యం
- ఇంధన వినియోగంలో దేశం మూడో స్థానం
- యూపిఎ హయాంలో దేశంలో రక్తపుటేరులు పారాయి
- ప్రపంచ దేశాల చూపులన్నీ భారత్‌వైపే
- కొందరు అతిగా ఊహించుకుంటున్నారని రాహుల్‌కు చురకలు
- రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై మోడీ సమాధానం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8(సమసమాజం):** భారతదేశం ప్రబల ఆర్థిక కేంద్రంగా ఎదగిందని, ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూస్తున్నాయని ప్రధాని మోడీ అన్నారు. అన్నిరంగాల్లో ఉజ్వలంగా ముందుకు సాగుతోందని అన్నారు.రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై లోక్‌సభలో మోడీ మాట్లాడారు. ఎన్నికలే జీవితం కాదని..140 కోట్ల ప్రజల సంక్షేమమే తమకు ముఖ్యమన్నారు. కొవిడ్ ను భారత్ సమర్ధవంతంగా ఎదుర్కొందని చెప్పారు. చాలా దేశాలను నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వేధిస్తున్నాయని ఇలాంటి సమయం లోనూ మనం ప్రపంచలోనే ఐదో అతిపెద్ద ఆర్థికశక్తిగా ఎదిగామని అన్నారు. ఇవాళ జీ20 సదస్సును నిర్వహించే స్థాయికి ఎదిగామని ..ఇది కొందరికి కంటగింపు కావొచ్చు కానీ తనకైతే గర్వంగా ఉందని తెలిపారు. ప్రపంచ దేశాలన్నీ ఈరోజు భారత్ వైపు చూస్తున్నాయని ప్రధాని మోడీ అన్నారు.మొబైళ్ల తయారీలో దేశం రెండో స్థానంలో ఉందని... డిజిటల్ ఇండియాను చూసి ప్రపంచ దేశాలు ఆశ్చర్య పోయాయని చెప్పారు. ఇంధన వినియోగంలో దేశం మూడో స్థానంలో ఉందన్నారు. కామన్ వెల్త్ క్రీడల్లో మన ఆడపిల్లలు అద్భుతంగా రాణిస్తున్నారని కొనియాడారు. స్టార్టప్‌లలో మనం మూడో ప్లేసులో ఉన్నామన్నారు. ప్రతిరంగంలో భారత్ చరిత్ర సృష్టిస్తోందన్నారు. ఇవన్నీ చూసిన కొందరు నిరాశవాదులకు నిద్రపట్టడం లేదని ఎద్దేవా చేశారు. 2014 నుంచి ఇప్పటి వరకు ఏం చేశామో ప్రజలకు తెలుసని మోడీ అన్నారు. జీవితం అంటేనే సవాళ్లమయం.. ఆ సవాళ్లకంటే 140 కోట్ల దేశజనాభనే ముఖ్యం. అనేక దేశాల్లో ధరలు ఆకాశాన్నంటాయి.. నిరుద్యోగం పెరిగిపోయింది. పొరుగుదేశాల్లో పరిస్థితి భయంకరంగా ఉంది. ఇలాంటి సమయంలో భారత్ మాత్రం గర్వంగా నిలబడిందన్నారు. ఇది ఎవరు భరించలేకపోతున్నారో అర్థం చేసుకోండి.. సంపూర్ణ మెజార్టీతో కూడిన నిర్ణయాత్మక ప్రభుత్వం ఉందన్నారు. ప్రపంచ దేశాలు భారత్‌ను నమ్మకంతో చూస్తున్నాయి. భారత్ సామర్థ్యం పెరుగుతుండటమే కారణం.. భారత్‌లో స్థిరత్వం ఉంది. స్థిరమైన ప్రభుత్వం ఉంది. దేశానికి కాలానుగుణంగా ఏంకావాలో అది అందిస్తున్నాం. కరోనా సమయంలో మేడిన్ ఇండియా వ్యాక్సిన్ తయారు చేసి.. కోట్లాది మందికి ఉచితంగా టీకాలు అందించాం అని అన్నారు. ప్రధాని మోదీ ప్రసంగానికి ముందు కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు. ప్రధాని గారూ, ప్రజాస్వామ్య స్వరాన్ని మీరు చెరిపివేయలేరు అని అన్నారు. భారతదేశ ప్రజలు మిమ్మల్ని సూటిగా ప్రశ్న అడుగుతున్నారు. నాకు సమాధానం చెప్పండి అంటూ ట్వీట్ చేశారు. ఇదిలావుంటే, లోక్‌సభ నుంచి బీఆర్‌ఎస్ వాకౌట్ చేసింది. 2004 నుంచి 2014 వరకు దేశంలో అవినీతి రాజ్యమేలిందని ప్రధాని మోడీ ఆరోపించారు. ఎన్నో భారీ స్కాంలు జరిగాయని విమర్శించారు. ఆ దశాబ్దం అవినీతి దశాబ్దం అని అన్నారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఉగ్రవాదం రాజ్యమేలిందని చెప్పారు. ఆ దశాబ్దకాలం దేశంలో రక్తపుటేరులు పారాయని విమర్శించారు. ఆ పదేళ్లు భారత్ తీవ్రంగా నష్టపోయిందన్నారు. ఎన్నికల్లో ఓడిపోతే.. కేసులు ఓడిపోతే సుప్రీం కోర్టు తీర్పును కూడా తప్పుబట్టేవారన్నారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా మాట్లాడిన మోడీ.. రాష్ట్రపతి ప్రసంగం దేశానికి ఆదర్శమని అన్నారు. ఆదివాసీ సమాజానికి గొప్ప గౌరవం దక్కిందన్నారు. నిన్న సభలో కొంత మంది సభ్యులు ఉత్సాహంగా వ్యాఖ్యలు చేశారన్నారు. నిన్న ఓ పెద్ద నాయకుడు రాష్ట్రపతిని విమర్శించారని రాహుల్ గాంధీని ఉద్దేశించి సెటైర్లు వేశారు. నేతల వ్యాఖ్యలు వారి మనసులోని ద్వేషాన్ని బయటపెట్టాయన్నారు. ఒకప్పుడు భారత్ తన సమస్యల పరిష్కారానికి ఇతరులపై ఆధారపడేది..కానీ ఇపుడు భారత్ ఇతర సమస్యలను పరిష్కరిస్తుందని రాష్ట్రపతి చెప్పారని మోడీ గుర్తు చేశారు. భారత్ ఈ క్షణం కోసమే ఎంతో కాలం నుంచి ఎదురుచూస్తుందని మోడీ చెప్పారు. దేశంలో అవినీతిని తరిమి కొట్టామని అన్నారు. మోడీ ప్రసంగం చేస్తున్నంత సేపు అధికారపక్ష సభ్యులు చప్పట్లతో బల్లలు చరిచారు. ప్రధాని తన ప్రసంగంలో ప్రతిపక్షాలకు అనేకసార్లు చురకలంటించారు. గతంలో తన సమస్యల పరిష్కారం కోసం భారత్ ఇతరులపైన ఆధారపడేదని, నేడు భారతే ఇతర సమస్యలను పరిష్కరిస్తోందన్నారు. ఇది కొంతమందికి కంటగింపుగా ఉండొచ్చని, తనకైతే గర్వంగా ఉందని ప్రధాని చెప్పారు. నిరాశలో ఉన్న కొందరు దేశ ప్రగతిని అంగీకరించలేకపోతున్నారని ప్రతిపక్ష నేతలను మోదీ ఎద్దేవా చేశారు. కొందరు నిరాశలో మునిగి పోయి దేశ విజయాలను సహించలేకపోతున్నారని మోదీ చెప్పారు. దర్యాప్తు సంస్థలను విపక్షాలన్నీ కలిసి విమర్శలు చేస్తున్నాయని మోదీ సెటైర్ వేశారు. ఈడీ దెబ్బకు ప్రతిపక్షనాయకులంతా ఏకతాటిపైకి వచ్చారన్నారు. ఈడీకి ధన్యవాదాలు చెప్పాల్సిందేనన్నారు. తన జీవితాన్ని దేశం కోసం అంకితం చేశానని, ప్రజలకు తనపై విశ్వాసం ఉందని, అది విపక్షాలకు అందదని ప్రధాని చెప్పారు. తాను 25 కోట్ల కుటుంబాల సభ్యుడినని మోదీ చెప్పారు. కొందరు ఒకే కుటుంబానికి సేవ చేశారని, తాను 25 కోట్ల కుటుంబాలకు సేవ చేస్తున్నానని మోదీ చెప్పారు. ఒకప్పుడు రైల్వే అంటే యాక్సిడెంట్లు గుర్తుకొచ్చేవని, నేడు వందే భారత్ రైళ్లు చూసి ప్రజలు గర్వపడుతున్నారని ప్రధాని చెప్పారు. 2004 నుంచి 2014 వరకూ దేశంలో అవినీతి రాజ్యమేలిందని ప్రధాని ఆరోపించారు. దేశంలో ఆ పదేళ్లు రక్తపుటేర్లు పారాయన్నారు. భారత్ తీవ్రంగా నష్టపోయిందన్నారు. దేశంలో 70 సంవత్సరాలలో 70 ఎయిర్‌పోర్టులు నిర్మిస్తే తమ ప్రభుత్వం 9 సంవత్సరాలలో 70 ఎయిర్‌పోర్టులు నిర్మించిందని మోదీ చెప్పారు. జలమార్గాలను కూడా అభివృద్ధి చేస్తున్నామన్నారు. మరోవైపు మోదీ ప్రసంగాన్ని ప్రతిపక్ష సభ్యులు అడ్డుకున్నారు. అదానీ వ్యవహారంపై జేపీసీ వేయాలన్న డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకోకపోవడంతో బీఆర్‌ఎస్ సభ నుంచి వాకౌట్ చేసింది.

# రేవంత్ వ్యాఖ్యలపై చట్టపరంగా చర్య తీసుకోవాలి

- డిజిపిని కలిసి ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీలు
- రేవంత్ వ్ఆయఖ్యలను తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యేలు

**హైదరాబాద్,ఫిబ్రవరి8(సమసమాజం):** పీసీసీ అధ్యక్షుడు, పార్లమెంట్ సభ్యుడు రేవంత్‌రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీలు రాష్ట్ర డీజీపీ అనిల్ కుమార్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. బుధవారం ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, టి. రవీందర్ రావు, ఎల్.రమణ, తాతా మధు, శంభీపూర్ రాజు, దండె విఠల్ కలిసి డీజీపీ కార్యాలయానికి వెళ్లి డీజీపీని కలిశారు. రేవంత్ రెడ్డి తన పాదయాత్రలో ముఖ్యమంత్రి పరిపాలనా కార్యాలయం, నివాసాన్ని గ్రైనైడ్స్ పెట్టి పేల్చి వేయాల్సిందిగా కోరడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. చట్ట సభల్లో సభ్యుడిగా ఉండి అధికార భవనాలను కూల్చివేయాల్సిందిగా కోరడమంటే , ఖచ్చితంగా ఇది చట్టవ్యతిరేక చర్యగా భావించాలని కోరారు. రేవంత్ ప్రసంగాన్ని పరిశీలించి చట్టపరమైన చర్యలను వెంటనే తీసుకోవాలని డీజీపీని కోరారు. మరోవైపు పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, గండ్ర వెంకట రమణా రెడ్డి మండిపడ్డారు. ప్రగతి భవన్ ను పేల్చాలన్న వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. శాసనసభ మీడియా పాయింట్‌లో సుదర్శన్‌రెడ్డి మాట్లాడారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను సీఎల్పీ నేత భట్టి, జానారెడ్డి సమర్థిస్తారా అని ప్రశ్నించారు.ప్రగతి భవన్‌ను పేల్చాలన్న రేవంత్‌పై పీడీ యాక్ట్ పెట్టి జైల్లో పెట్టాలని, ఈ వ్యాఖ్యలపై డీజీపీకి ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు. మహాత్మా గాంధీ మూల సిద్దాంతాలను కాంగ్రెస్ పార్టీ మార్చుకుందా అని దుయ్యబట్టారు. ఛత్తీస్‌ఘడ్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. అక్కడ ప్రభుత్వ ఆఫీస్ లని పేల్చాలని డిమాండ్ చేస్తారా అని నిలదీశారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి మాట్లాడుతూ..రేవంత్ రెడ్డి క్రిమినల్ మాదిరిగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. రాహుల్ గాంధీ జోడో యాత్ర చేస్తే ,రేవంత్ తోడో యాత్ర అంటున్నారని విమర్శించారు. ఉనికిని కాపాడుకునే ప్రయత్నంలో పీసీసీ అధ్యక్షుడు సంఘ విద్రోహ శక్తులా మాట్లాడుతున్నారని ఆరోపించారు. మావోయిస్టులను రేవంత్ రెడ్డి సమర్థిస్తున్నారా మావోయిస్టుల పై కాంగ్రెస్ స్టాండ్ ఏమిటి ? విధ్వంసమే విధానం అని చెబుతారా ?పేల్చేయడం?కుల్చేయడం అసాంఘిక శక్తుల మాట్లాడే మాటలని పేర్కొన్నారు.

# సుప్రీంలోనూ దక్కని ఊరట

ఎమ్మెల్యేలకు ఎర కేసులో స్టేకు నిరాకరణ



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8(సమసమాజం):** ఎమ్మెల్యేలకు ఎర కేసుకు సంబంధించి..ఫాం హౌస్ కేసులో తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులోనూ ఎదురుదెబ్బ తగిలింది. కేసును సీబీఐకు అప్పగించాలంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఇచ్చేందుకు సీజేఐ ధర్మాసనం నిరాకరించింది. కేసును విచారించి మెరిట్స్ ఉంటే హైకోర్టు తీర్పును రివర్స్ చేస్తామని సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ స్పష్టం చేశారు. కేసును ఫాస్ట్ ట్రాక్ చేయాలన్న ప్రభుత్వ అభ్యర్థనను కూడా ధర్మాసనం తోసిపుచ్చింది. తదుపరి విచారణను ఈ నెల 17కు వాయిదా వేసింది. ఫాం హౌస్ కేసులో హైకోర్టును తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం సుప్రీంను ఆశ్రయించింది. సీబీఐ కేసు విచారణ చేపడితే సాక్ష్యాలన్నీ ధ్వసం అవుతాయని పిటిషన్‌లో ఆందోళన వెలిబుచ్చింది.

# రేవంత్ వ్యాఖ్యలపై మండిపడ్డ బిఆర్ఎస్


జిల్లాలో శవయాత్ర నిర్వహించి దిష్టిబొమ్మ దహనం

**వరంగల్,ఫిబ్రవరి8(సమసమాజం):** తెలంగాణ ప్రగతి భవన్‌ను పేల్చివేయాలని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్‌ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేసాయి. ఈ వ్యాఖ్యలకు నిరసనగా వరంగల్ జిల్లాలోని బీఆర్‌ఎస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు రేవంత్ దిష్టిబొమ్మతో శవయాత్ర నిర్వహించి దహనం చేశారు. నర్సంపేట, చెన్నారావుపేట, నెక్కొండ, ఖానాపురం, నల్లబెల్లి, దుగ్గొండి మండల కేంద్రాల్లో దిష్టిబొమ్మలను దహనం చేశారు. పార్లమెంట్ సభ్యుడుగా ఉండి పరిపాలనా భవనం, తెలంగాణ ప్రగతికి చిహ్నమైన ప్రగతి భవన్ ను పేల్చేయమనటం హేయమైన చర్య అని అన్నారు. అతడిపై పీడీ యాక్టు కింద కేసుపెట్టి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, వెంటనే క్షమాపణలు చెప్పాలన్నారు. లేదంటే ప్రజలు, ఉద్యమకారులు తగిన బుద్ధి చెపుతారని హెచ్చరించారు.ప్రగతి భవన్ పై కుట్రపన్నిన రేవంత్ రెడ్డి, సీతక్కలపై చట్టపరంగా పోరాడుతామని ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ వెల్లడించారు. ములుగులో మీడియా సమావేశంలో మాట్లాడుతూ సీతక్క స్క్రిప్ట్ ప్రకారమే రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. ఎమ్మెల్యేగా ఓడిపోయిన వ్యక్తి సీఎం కేసీఆర్‌ను విమర్శించడం హాస్యాస్పదమని అన్నారు. రేవంత్ భాష జంతువులు సైతం సిగ్గు పడే విధంగా ఉన్నాయని ఆరోపించారు. రేవంత్ రెడ్డి, సీతక్క చంద్రబాబు ఏజెంట్లని తెలిపారు. నక్సలైట్లతో రేవంత్ రెడ్డికి ఉన్న సంబంధాలను బహిరంగపరచాలని డిమాండ్ చేశారు.మేడారం యాత్రలో రేవంత్ రెడ్డికి తొలి అడుగు కాదని కాంగ్రెస్ పార్టీకి అది చివరి అడుగని విమర్శించారు.



# బిజెపికి అసెంబ్లీలో గది కేటాయించరా ?

ఇదెక్కడి న్యాయం అంటూ ఈటల నిలదీత



**హైదరాబాద్,ఫిబ్రవరి8(సమసమాజం):** అసెంబ్లీలో బీజేపీకి గది కేటాయించక పోవడంపై ఆ పార్టీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తీవ్రఅసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని సభలో లేవనెత్తుతూ... అసెంబ్లీలో టిఫిన్ చేయడానికి కూడా తమకు రూం లేదని అన్నారు. రూం కూడా కేటాయించకపోవడం ఎమ్మెల్యేలను అవమానించడమే అని తెలిపారు. తాము కార్లలో కూర్చుంటున్నామని అన్నారు. అసెంబ్లీలో బీజేపీ సభ్యులకు ఆఫీస్ కేటాయించాలి. ముగ్గురు ఎమ్మెల్యేలం ఉన్నాము కానీ మాకు ఆఫీస్ ఇవ్వడం లేదు. కనీసం యూరినల్స్ కు వెళ్లేందుకు కూడా మాకు వెసులుబాటు లేదు. ఇంత అవమానమా?. ఈ విషయంపై స్పీకర్‌ను అరడజను సార్లు కలిశాం. ఏదైనా సమస్యపై కూర్చుని మాట్లాడేందుకు ఒక రూం ఇయ్యరా. బీజేపీ సభ్యులను బిజినెస్ అడ్వైజరీ కమిటీమీటింగ్‌కు కూడా పిలుస్తలేరు. గతంలో సీపీఐ, సీపీఎం, ఒక్కొక్క సభ్యులు ఉన్నప్పటికీ బీఏసీకి పిలిచారు. ఇది అన్యాయం కాదా అంటూ ప్రశ్నించారు. ఈటల మాటలకు మంత్రి హరీష్ రావు మధ్యలో అడ్డుతగిలారు. సీనియర్ సభ్యులుగా తమకు నిబంధనలు తెలియవా అని ప్రశ్నించారు. ఐదుగురు సభ్యులు ఉంటేనే ఛాంబర్ ఇవ్వాలని నిబంధన ఉందన్న విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు. బడ్జెట్‌పై చర్చ జరుగుతున్న సమయంలో బడ్జెట్ పరిమితికి లోబడి, ఇచ్చిన సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ.. విలువైన సూచనలు, సలహాలు ఇవ్వాలని మంత్రి హరీష్‌రావు కోరారు. అయినప్పటికీ గది అంశంపై ఈటల మాట్లాడుతుండటంతో... సమస్య ఉంటే తన ఛాంబర్‌కు వచ్చి కలవాలని స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి సూచించారు. మంత్రులు చెప్పిన విధంగా బడ్జెట్‌పై తమకు ఇచ్చిన సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సీనియర్ శాసనసభ్యులు అయిన తమరు నిబంధనలు పాటించి... దానికి అనుగుణంగా వెళ్లాలని స్పీకర్ పోచారం తెలిపారు. దీంతో ఎమ్మెల్యే ఈటల రాజేందర్ బడ్జెట్‌పై అభిప్రాయాలను సభ ముందు ఉంచారు.

# లిక్కర్ స్కామ్‌లో సిబిఐ కస్టడీకి కవిత ఆడిటర్



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8(సమసమాజం):** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయిన ఎమ్మెల్సీ కవిత మాజీ సీఏ గోరంట్ల బుచ్చిబాబు సీబీఐ కస్టడీకి కోర్టు ఓకే చెప్పింది. సీబీఐ అధికారులు 5 రోజుల కస్టడీ కోరగా.. రౌస్ ఎవెన్యూ కోర్టు 3 రోజులు మాత్రమే అనుమతించింది. లిక్కర్ స్కాంలో మంగళవారం అరెస్ట్ చేసిన బుచ్చిబాబును సీబీఐ మధ్యాహ్నం కోర్టులో హాజరుపరిచి కస్టడీ కోరింది. ఆయన తరఫున వాదనలు వినిపించిన అడ్వొకేట్ ప్రమోద్ కుమార్ దూబే కస్టడీని వ్యతిరేకించారు. కేసు దర్యాప్తునకు సహకరిస్తున్నందున కస్టడీ అవసరం లేదని కోర్టుకు విన్నవించారు. వృత్తిపరంగా బుచ్చిబాబు క్లయింటుకు సేవలందించారని, ఓ సమావేశంలో పాల్గొన్నంత మాత్రాన బుచ్చిబాబుపై నిందలు మోపడం సరికాదని అన్నారు. లిక్కర్ స్కాం కేసులో బుచ్చిబాబు లబ్దిదారుడు కాదని, ఆయన ద్వారా డబ్బులు చేతులు మారలేదన్న విషయాన్ని న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. మరోవైపు చట్టప్రకారమే బుచ్చిబాబును అరెస్ట్ చేశామన్న సీబీఐ తరపు న్యాయవాది కేసు విచారణకు సహకరించనందునే ఆయన కస్టడీ కోరుతున్నట్లు చెప్పారు. ఇరు పక్షాల వాదనలు విన్న స్పెషల్ కోర్టు జడ్జి బుచ్చిబాబును 3 రోజుల సీబీఐ కస్టడీకి అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# గురుకులాలతో పెరిగిన డిమాండ్

అందరికీ విద్య ప్రభుత్వ లక్ష్యం: సబిత



**హైదరాబాద్,ఫిబ్రవరి8(సమసమాజం):** కేజీ టు పీజీ ఉచిత విద్య అందించాలనేది సీఎం కేసీఆర్ తాపత్రయమని మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. గురుకులాల్లో సీట్ల కోసం పోటీ పడుతున్నారని చెప్పారు. గతంలో ఎప్పుడూ లేనంతగా విద్యారంగానికి ప్రభుత్వం ఖర్చు చేస్తోందని అన్నారు. మండలిలో సభ్యుల ప్రశ్నలకు ఆమె సమాధానం ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 12 వందలకుపైగా గురుకులాలను ఇంటర్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేసుకున్నామని తెలిపారు. శాసన మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సబిత సమాధానమిచ్చారు. జూనియర్ కాలేజీల్లో ఉండే విద్యార్థుల సంఖ్యను బట్టి డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేస్తామన్నారు. నిజామాబాద్ జిల్లాలో 6 ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు ఉండగా 7 వేల మంది విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో ఎన్ని కాలేజీలు అవసరమున్నాయో నివేదికలు తీసుకుంటున్నామ ని చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటికే 56 మహిళా డిగ్రీ కాలేజీలను ఏర్పాటుచేసుకున్నామన్నారు.

# ఆసార పెన్షన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

మండలిలో వెల్లడించిన మంత్రి ఎర్రబెల్లి

**హైదరాబాద్,ఫిబ్రవరి8(సమసమాజం):** ఒంటరి మహిళలకు కూడా పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. కేవలం ఆసరా పింఛన్ల కోసమే రాష్ట్ర ప్రభుత్వం నెలకు రూ.971 కోట్లు ఖర్చు చేస్తున్నదని చెప్పారు. సీఎం కేసీఆర్ మానవీయ కోణంలో ఆలోచించి ఆసరా పింఛన్లు ఇస్తున్నారని చెప్పారు. శాసన మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి ఎర్రబెల్లి సమాధానం ఇచ్చారు. ఆసరా పెన్షన్ వయస్సు తగ్గించిన తర్వాత లబ్దిదారుల సంఖ్య 44,12,882కు చేరిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రూ.200 మాత్రమే పెన్షన్ అందిస్తున్నదని, అదికూడా 6 లక్షల 66 వేల మందికేనని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం మాత్రం 44 లక్షల మందికి పింఛన్ ఇస్తున్నదని వెల్లడించారు. సీఎం కేసీఆర్ మనసున్న మారాజు కాబట్టే.. జనం మనసెరిగి ఆసరా పెన్షన్ ఇస్తున్నారని తెలిపారు.

# కష్టమర్లకు ఆర్‌బిఐ షాక్




(మొదటి పేజీ తరువాయి) ప్రభావంతో కంపెనీలకు, వ్యక్తులకు రుణాల వడ్డీ రేటును వాణిజ్య బ్యాంకులు తగ్గించే అవకాశం ఉంటుంది.బ్యాంకులు తమ వద్ద డబ్బు ఎక్కువగా ఉంది అనుకుంటే దానిని రిజర్వ్ బ్యాంకుకు రుణాలుగా ఇవ్వవచ్చు. అలా బ్యాంకుల వద్ద రుణాలుగా తీసుకున్న మొత్తానికి ఆర్‌బీఐ చెల్లించే వడ్డీ రేటునే రివర్స్ రేపో రేటు అంటారు. ఇది రెపో రేటు కన్నా తక్కువగా ఉంటుంది. రిజర్వ్ బ్యాంక్ ఇండియా గవర్నర్ శక్తికాంత్ దాస్ బుధవారం మీడియాతో మాట్లాడారు. రెపోరేటను 25 బేసిస్ పాయింట్లు పెంచినట్లు ఆయన తెలిపారు. రెపో రేటు పెంపుతో మళ్లీ పెరగనున్న వడ్డీ రేట్లు పెరగనున్నాయి. దీంతో రుణ ఈఎంఐలు పెరిగే అవకాశాలు ఉన్నట్లు కూడా అంచనా వేస్తున్నారు. ఆర్బీఐ రెపో రేటును పెంచడం ఇది వరుసగా ఆరోసారి. రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు పెంచుతున్నట్లు శక్తికాంత్ దాస్ చెప్పారు. దీంతో రెపో రేటు 6.5 శాతానికి చేరుకున్నది. కొన్ని నెలల క్రితం ఉన్న ప్రపంచ ఆర్థిక స్థితి ఇప్పుడు లేదని, చాలా వరకు పెద్ద ఆర్థిక వ్యవస్థల్లో ప్రగతి కనిపిస్తోందని, కానీ ద్రవ్యోల్బణం స్వల్ప స్థాయిలో ఉన్నట్లు దాస్ వెల్లడించారు. 2023-24లో నాలుగవ క్వార్టర్‌లో ద్రవ్యోల్బణం సగటున 5.6 శాతం ఉండే అవకాశాలు ఉన్నట్లు దాస్ చెప్పారు. ఈ ఏడాది వాస్తవ జీడీపీ 6.4 శాతంగా ఉంటుదని ఆయన అన్నారు.

# హైకోర్టులో మరోమారు సర్కార్‌కు ఎదురుదెబ్బ

(మొదటి పేజీ తరువాయి) కొనుగోలు కేసును సీబీఐకి అప్పగిస్తూ ఇచ్చిన తీర్పుపై స్టే ఇవ్వాలంటూ రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు సింగిల్ బెంచ్‌లో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. గతంలో ఇచ్చిన తీర్పును సమీక్షించి ఆర్డర్‌ను సస్పెండ్ చేయాలని కోరింది. అయితే ప్రభుత్వ పిటిషన్ ను పరిశీలించిన న్యాయమూర్తి గతంలో ఈ అంశంపై విచారణకు సీజే బెంచ్ నిరాకరించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రధాన న్యామూర్తి అనుమతిస్తేనే విచారణ జరుపుతామని స్పష్టం చేశారు. సీజే పర్మిషన్ తీసుకుంటామని అడ్వొకేట్ జనరల్ చెప్పడంతో ధర్మాసనం కేసు విచారణ బుధవారానికి వాయిదా వేసింది. తాజాగా ఈ పిటిషన్‌పై విచారణ జరపలేమని సింగిల్ జడ్జి బెంట్ స్పష్టం చేసింది.



# ఉద్యమకారులకే ప్రవేశం లేని ప్రగతిభవన్



(మొదటి పేజీ తరువాయి) ఆహ్వానిస్తామని తెలిపారు. ములుగు జిల్లాలో హాత్ సే హాత్ జోడో యాత్ర భాగంగా ప్రగతిభవన్‌పై రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేసి వార్తల్లో నిలిచారు. పేదలకు ఉపయోగం లేని ప్రగతిభవన్ ఎందుకని ప్రశ్నించారు. ప్రగతిభవన్‌ను నక్సలైట్లు పేల్చేయాలని అన్నారు. ఆనాడు దొరల గడీలను పేల్చేసిన నక్సలైట్లు నేడు ప్రగతి భవన్‌ను లేకుండా చేసినా అభ్యంతరం లేదంటూ వ్యాఖ్యలు చేశారు. వచ్చే జనవరి మొదటి వారంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటవుతుందని టీ పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటి సంతకం పోడు భూములు సమస్య పరిష్కరం కోసమే ఉంటుందన్నారు. కేసీఆర్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయన్న రేవంత్..తాను కేసులుకు భయపడనని, తనకు కేసులు కొత్తేమీ కాదన్నారు. 'కేసీఆర్ భూతం లాంటివాడు. పట్టి సీసాలో బంధించాలి. లేకపోతే తట్టుకోలేం. కేసీఆర్ వ్యతిరేక శక్తులందరూ కలిసి కాంగ్రెస్ కు సపోర్టు చేయాలి' అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. అమరవీరుల కుటుంబాలకు అనుమతి లేని ప్రగతిభవన్ ఎందుకని రేవంత్ ప్రశ్నించారు. కోవర్టు ఆపరేషన్‌లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దిట్ట అంటూ కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచి.. అధికార పార్టీలో చేరిన12 మంది ఎమ్మెల్యేలపై సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 3 వేల లిక్కర్ షాపులు, 60 వేల బెల్టు షాపులు ఏర్పాటు చేసి, ప్రజలను తాగుబోతులుగా చేశారంటూ ముఖ్యమంత్రిపై రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఇప్పటి వరకూ రుణమాఫీ చేయకపోవడంతో రైతులు అప్పులపాలయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రేవంత్ కామెంట్స్ రాష్ట్ర వ్యాప్తంగా పెను దుమారాన్ని రేపుతున్నాయి. మరోవైపు రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేతలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ప్రగతిభవన్‌ను కూల్చివేయాలంటూ రేవంత్ చేసిన వ్యాఖ్యల వెనుక కుట్రకోణం ఉందని అనుమానం వ్యక్తం చేస్తూ ములుగు, నర్సంపేట పోలీస్‌స్టేషన్లలో బీఆర్ఎస్ కార్యకర్తలు ఫిర్యాదు చేశారు. ప్రగతిభవన్‌ను డైనమేట్లు పెట్టి పేల్చాలన్న వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు రేవంత్‌ను జైల్లో పెట్టాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, జానారెడ్డి సమర్థిస్తారా? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డిపై పీడీ యాక్ట్ పెట్టి జైల్లో పెట్టాలని అన్నారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై డీజీపీకి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. మహాత్మా గాంధీ మూల సిద్ధాంతాలను కాంగ్రెస్ పార్టీ మార్చుకుందా అని నిలదీశారు. పక్కనే ఉన్న ఛత్తీస్‌ఘడ్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని... అక్కడ ప్రభుత్వ ఆఫీస్‌లపై పేల్చాలని డిమాండ్ చేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ఉన్న పీసీసీలు అందరూ రేవంత్ తరహా కామెంట్స్ చేస్తారా అంటూ పెద్దసుదర్శన్ రెడ్డి ప్రశ్నించారు.

## ప్రధాని మోడీ ప్రసంగాన్ని బహిష్కరించిన బిఆర్ఎస్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి8(సమసమాజం): లోక్ సభలో ప్రధాని మోడీ ప్రసంగాన్ని బీఆర్ఎస్ బాయ్‌కాట్ చేసింది. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా మోడీ ప్రసంగించారు. ఈ సందర్భంగా మోడీ ప్రసంగాన్ని బైకాట్ చేస్తూ బీఆర్ఎస్ ఎంపీలు లోక్‌సభ నుంచి వాకౌట్ చేశారు. అదానీ వ్యవహారంపై జేపీసీ వేయాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. తమ డిమాండ్ ను పరిగణలోకి తీసుకోకపోవడంతో సభ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు బీఆర్ఎస్ లోక్ సభాపక్ష నేత నామానాగేశ్వర్ రావు చెప్పారు. దీంతో సభ నుంచి వెళ్లిపోయారు.

## జనవాసాల్లో గోదాములను తరలిస్తాం: తలసాని

హైదరాబాద్,ఫిబ్రవరి8(సమసమాజం):గ్రేటర్ హైదరాబాద్ లో జనావాసాల మధ్య ఉన్న గోదాములను మరో చోటకు తరలిస్తామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. సికింద్రాబాద్ రాంగోపాల్ పేటలో ఇటీవల అగ్నిప్రమాదం జరిగిన డెక్కన్ మాల్ ప్రాంతాన్ని మంత్రి తలసాని సందర్శించారు. మరో రెండు రోజుల్లో భవనం కూల్చివేత పనులు పూర్తవుతాయని చెప్పారు. బిల్డింగ్ పరిసరాల్లోని ఇండ్లకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ



కూల్చివేయించామని తెలిపారు. గోదాముల యజమానులు నిబంధనలు, జాగ్రత్తలు పాటించకపోవడం వల్లే పలుచోట్ల అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందన్నారు.

# ప్రజల ఆకాంక్షలకు భిన్నంగా పాలన

(మొదటి పేజీ తరువాయి) చర్చలో మాట్లాడుతూ ఆయన ప్రభుత్వ విధానాలను తూర్పారా బట్టారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత మెఘా కృష్ణారెడ్డి, మై హోం రామేశ్వర్ రావు, బండి పార్థసారధి తదితరుల ఆస్తులు పెరిగాయే తప్ప ప్రజలకు ఒరిగిందేమి లేదన్నారు. గల్లీకో బెల్ట్ షాపు పెట్టి రాష్ట్రాన్ని మత్తులో ముంచారని భట్టి ఆరోపించారు. ప్రైవేట్ స్కూల్లో కూడా ఫీజుల నియంత్రణ అంశాన్ని ఆయన ప్రస్తావించారు. కనీసం ప్లే గ్రౌండ్ కూడా లేని స్కూళ్లు లక్షల్లో ఫీజులు వసూలు చేయడంపై భట్టి ఫైర్ అయ్యారు. నారాయణ, శ్రీచైతన్య సంస్థలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. పాదయాత్ర చేసిన సమయంలో ప్రజా సమస్యలు చాలా వరకు తెలుసుకున్నానని భట్టి అన్నారు. ఉండేందుకు ఇల్లు కూడా లేని వారి కష్టాన్ని కళ్లారా చూశానన్నారు. ప్రియాంక అనే యువతి ఆవేదనను గుర్తు చేసుకున్న ఆయన.. పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఎందుకు ఇవ్వడం లేదని ప్రభుత్వాన్ని నిలదీశారు. పేదలకు భూ పంపిణీ చేయాల్సింది పోయి.. పంపిణీ చేసిన భూమిని ప్రభుత్వమే లాక్కుంటోందని మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లాలో భూమిని లాక్కొని.. హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో ఎ÷-లాట్లను చేసి అమ్ముతోందని భట్టి ఆరోపించారు. రాష్ట్ర బ్జడెట్‌పై ప్రజలు పెట్టుకున్న ఆశలను నిరాశపరిచారని, అంకెలు పెద్దగా ఉన్నాయి..



కేటాయింపులు చిన్నగా ఉన్నాయి.. అంటూ సీఎల్పీ నేత భట్టి విక్రమార్క విమర్శించారు. అంకెలలో పెద్ద గారడీ ఉందని.. ట్యాక్స్ రెవెన్యూ రూ. 40 వేల కోట్ల పెరుగుదల చూపించారని.. పన్నులు పెంచకుండా ఇది ఎలా సాధ్యమని ప్రశ్నించారు. కేంద్రం గ్రాంట్స్ రూ. 10వేల కోట్లకు మించడం లేదని.. అయినా రూ. 40 వేల కోట్లు చూపించారన్నారు. బడ్జెట్‌లో రూ. 70 వేల కోట్లు అంచనాలకు అందడం లేదన్నారు. తలసరి ఆదాయం పెరిగిందని ఏ లెక్క ప్రకారం చెప్తున్నారని భట్టి విక్రమార్క ప్రశ్నించారు. రాష్ట్రంలో కొంత మంది తలసరి ఆదాయం మాత్రమే పెరిగిందని. పేదలు ఇళ్ళ కోసం కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూస్తున్నారన్నారు. ఆదాని వ్యవస్థ దేశ ఆర్థిక వ్యవస్థను మోసం చేసిందని ఆరోపించారు. ఆరోగ్య శ్రీ కార్డు రాష్ట్రంలో ఎక్కడా పనిచేయడం లేదన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులలో విచ్చలవిడిగా బిల్లులు వేస్తున్నారని, ప్రభుత్వం కట్టడి చేయాలని కోరారు.

## హైదరాబాద్ కేంద్రంగా పత్రికలను నడుపుతున్న ఎడిటర్స్‌కు హైదరాబాద్‌లోనే ఇండ్ల స్థలాలు ఇవ్వాలని మిడియా ఛైర్మన్ అల్లం నారాయణకు వినతి

హైదరాబాద్,ఫిబ్రవరి8(సమసమాజం): తెలంగాణలో ఉన్న చిన్న పత్రికల ఎడిటర్స్ హైదరాబాద్ కేంద్రంగా పత్రికలను నడుపుతు నందున హైదరాబాద్‌లో ఇండ్ల స్థలాలను కెటాయించాలని ప్రెస్ అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణకు జర్నలిస్టు అండ్ ఎడిటర్స్ ఫోరమ్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రసిడెంట్ గుండె యాదగిరి, వైస్ ప్రసిడెంట్ పృధ్విరాజ్.జి, జనరల్ సెక్రటరి విష్ణుమూర్తి, ట్రెజరర్ నాగరాజులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ మౌనిబాబా

(మొదటి పేజీ తరువాయి) మౌని బాబాలా ఉంటున్నారని విమర్శించారు. ఖర్గే కామెంట్లపై రాజ్యసభ ఛైర్మన్ ధన్‌కర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ హోదాకు అలాంటి పదాలు వాడటం సరికాదని సూచించారు. ప్రతిపక్ష నాయకుడి మాటలు సభలోని సభ్యులందరి మాటలను ప్రతిబింబించాలని చెప్పారు. దయచేసి సభలో హుందాగా వ్యవహరించాలని సూచించారు.



# లెటర్ తప్పా ! మీరు తప్పా ! మేము తప్పా !

(మొదటి పేజీ తరువాయి) చీఫ్‌లు, హౌసింగ్ సొసైటీలు, జర్నలిస్టు యూనియన్‌లు, సీనియర్ జర్నలిస్టుల విడివిడి అభిప్రాయాలను తీసుకున్నారు. మీడియా అకాడమీ లేఖ ప్రకారం మొదటగా ఎడిటర్స్ / బ్యూరోచీఫ్‌లతో సమావేశం ఉంటుందని లేఖలో తెలపటంతో తెలంగాణలో ఉన్న ఎడిటర్స్ హాజరైయ్యారు. మీటింగ్‌లో సమసమాజం పత్రిక ఎడిటర్ తన అభిప్రాయాన్ని, సలహాలను ఇవ్వాలని మైక్ తీసుకొని ఇండ్ల స్థలాలకు సంబంధించి ఎడిటర్ హెూదాలో మాట్లాడే ప్రయత్నం చేశారు. మీది మెయిన్ స్ట్రీమ్ మీడియా కాదు కదా ! అంటూ ఓ పత్రిక సంపాదకున్ని అవమానించారు. మీడియా అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ మరింత జోక్యం చేసుకొని సూచనలను నిరాకరించారు. ఈ మీటింగ్ మెయిన్ స్ట్రీమ్ మీడియాకు మాత్రమే అంటూ సమాధానం ఇచ్చారు. ఈ తంతును విక్షిస్తున్న తోటి ఎడిటర్స్ సద్దిచెప్పే ప్రయత్నం చేశారు. తోటి ఎడిటర్స్ ముందు అవమానానికి గురైన సమసమాజం పత్రిక ఎడిటర్ అక్కడి నుండి నిష్క్రమించారు.

### ఫోన్‌లో వివరణ కోరిన సమసమాజం పత్రిక ఎడిటర్

జరిగిన సంఘటనపై సమసమాజం పత్రిక ఎడిటర్ వివరణ కోరగా "నిన్ను ఎవరు రమ్మన్నరు... పిలువని పేరంటానికి వచ్చినవు అని అవహేళన చేస్తూ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ మాట్లాడారు. అంతటితో ఆగకుండా నన్ను ప్రశ్నిస్తావా? అంటూ ఆగ్రహించారు. మీము కూడా తెలంగాణ ఎడిటర్సమే, పత్రికా సంపాదకులమే కదా సార్ అని సద్దిచెప్పే ప్రయత్నం చేయగా నీలాంటి జర్నలిస్టులు తెలంగాణలో లక్షల మంది ఉన్నారు. మీ అందరికి చెప్పాలా అంటూ ఆగ్రహించారు. విపరీతపు దోరణితో ఎడిటర్స్‌పై విరుచుక పడుతున్న ప్రెస్ అకాడమీ ఛైర్మన్ తీరు ప్రభుత్వానికి అప్రతిష్టపాలు చేసే విధంగా తమ వ్యవహారం ఉన్నదని పలు పత్రికా ఎడిటర్‌లు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

### కార్పోరేట్ మీడియా జర్నలిస్టులకు ఇచ్చిన గౌరవ, మర్యాదలు చిన్న పత్రికల ఎడిటర్స్‌కు ఎందుకు ఇవ్వరు !

తెలంగాణ మంత్రిక కేటీఆర్ ఆదేశాల మేరకు జర్నలిస్టుల అభిప్రాయాలను తీసుకొని ఇండ్ల స్థలాలను ఇవ్వాలని మంత్రి భావించగా, మీడియా అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ మాత్రం మంత్రి కేటీఆర్‌కు సరైన రిపోర్టును పంపకుండా కేవలం కార్పోరేట్ మీడియాలో పనిచేసే జర్నలిస్టుల అభిప్రాయాలను సేకరించి నివేదించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. వారికి ఇచ్చే గౌరవ, మర్యాదలు చిన్న పత్రికల ఎడిటర్స్‌కు ఎందుకు ఇవ్వడం లేదని తెలంగాణ ఎడిటర్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### మీకు మీటింగ్ తరువాత పెడుతం అనడంలో ఆంతర్యం ఏమిటీ ?

మొదలు మెయిన్ స్ట్రీమ్ మీడియాకు, జర్నలిస్టులకు తరువాత మీటింగ్ ఏర్పాటు చేస్తున్నాము అనడంలో ఆంతర్యం ఏమిటో అర్ధం కాని పరిస్థితి. మేయిన్ స్ట్రీమ్ మీడియాకు ఇచ్చిన ప్రాధాన్యత మిగతా మీడియాకు ఎందుకు ప్రాధాన్యత ఇవ్వడం లేదు అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఒక వేళ మీటింగ్ పెడితే అది కంతి తుడుపు చర్యగా నిర్వహిస్తారో లేక ప్రభుత్వం చెప్పినట్లుగా జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు ఇచ్చి మాట నిలబెట్టుకునేందుకు మిడియా అకాడమీ ఆద్వర్యంలో మీటింగ్ నిర్వహిస్తారో లేదో చూడాలి.


# మొదలైన అసెంబ్లీ సమావేశాలు



(మొదటి పేజీ తరువాయి) జగపతిరావు, మందాడి సత్యనారాయణ రెడ్డి, గడ్డం రుద్రమదేవి మృతిపట్ల స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. దీంతో సభ్యులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించి సంతాపం తెలిపింది. అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం చట్ట సవరణ బిల్లును మంత్రి నిరంజన్ రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. హోమ్ సైన్స్ కోర్స్ పేరును కమ్యూనిటీ సైన్స్‌గా మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బీఎస్సీ అగ్రకల్చర్, హార్టికల్చర్ కోర్సులకు అనుబంధ గుర్తింపు ఇచ్చే అధికారం యూనివర్సిటీకి ఇస్తూ చట్ట సవరణ చేసింది. కొత్తగా వనపర్తి, కరీంనగర్‌లలో డిగ్రీ కాలేజీలను ప్రభుత్వం ప్రారంభించిన విషయం తెలిసిందే. ఆపై సభలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఇతరులు ఇచ్చిన పలు వాయిదా ప్రతిపాదనలను స్పీకర్ తిరస్కరించారు. తర్వాత 2023- 24 బడక్జెట్‌పై సాధారణ చర్చను మొదలు పెట్టాల్సిందిగా ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీని స్పీకర్ కోరారు.అనంతరం బడ్జెట్‌పై చర్చ మొదలయ్యింది. శాసనసభలో బ్జడెట్‌పై చర్చను ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కేంద్రం రాష్ట్రాల వాటా హక్కు నిధులు సరిగ్గా ఇవ్వడం లేదని ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఒవైసీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నివర్గాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నదని చెప్పారు. కేంద్రం చేసిన అప్పుల ముందు రాష్ట్రం అప్పులు పిసరంత అని వెల్లడించారు. తెలంగాణ అప్పుల గురించి కేంద్రం గగ్గోలు పెట్టడం విచిత్రంగా ఉందన్నారు. రూ.2.90 లక్షల కోట్లతో బ్జడెట్ ప్రవేశపెట్టిన మంత్రి హరీశ్ రావుకు అభినందనలు తెలిపారు. పునర్ విభజన చట్టం ప్రకారం కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రావడం లేదని విమర్శించారు. కేంద్ర పన్నుల వాటాలో ఆంధ్రప్రదేశ్‌కు 2/3వ వంతు, తెలంగాణకు 1/3 వంతు మాత్రమే ఇస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు మతంపేరుతో విషం నింపడం కంటే రాష్ట్రానికి రావాల్సిన నిధులపై కేంద్రాన్ని నిలదీయాలని సూచించారు. ఇకపోతే పాతబస్తీ అభివృద్ధి కెటిఆర్ సమావేశం ఏర్పాటు చేసినందుకు అభినందనలు తెలిపారు.

# అన్నిరంగాల్లోనూ బిజెపి వైఫల్యం

(మొదటి పేజీ తరువాయి) జరిగాయి. రెండో బడ్జెట్ లో నల్లధనాన్ని అరికడుతాం అని చెప్పారు. కానీ మరుసటి సంవత్సరమే పెద్ద నోట్లను రద్దు చేశారు. ఆర్థిక వ్యవస్థ చితికి పోయిందని గుర్తు చేశారు. దీంతో సామాన్య, మధ్య తరగతి ప్రజల బతుకులు రోడ్డున పడ్డాయని మంత్రి తెలిపారు. నల్లధనం తెచ్చి, ప్రజల ఖాతాల్లో వేస్తామని మోదీ చెబితే.. ప్రజలు జన్‌ధన్ ఖాతాలు తెరిచి ఎదురుచూస్తున్నారు. ఇప్పటికి కూడా ఒక్క పైసా డిపాజిట్ కాలేదన్నారు. మూడో బడ్జెట్ లో రైతులకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు ప్రకటించారు. కానీ రైతులను పట్టించుకోకుండా, 2020లో మూడు వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకొచ్చారని తెలిపారు. 750 మంది రైతులు ఉసురు పోసుకున్నారని గుర్తు చేశారు. ఈ దేశ ప్రజలను మోదీ ప్రభుత్వం మోసం చేసిందని హరీశ్‌రావు మండిపడ్డారు. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు అన్నారు.. ఇవ్వలేదు. అర్హులైన వాందరికి ఇండ్లు అని ప్రకటించారు.. అది అడ్రస్ లేదు. రైతుల ఆదాయం రెట్టింపు చేయలేదు. నదుల అనుసంధానం కాలేదు. అంతే కాదు.. బీజేపీ విజయాలు కూడా కొన్ని చెప్పుకోవాల్సిన అవసరం ఉందని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. జీడీపీని మంటగలపడంలో బీజేపీ సక్సెస్ అయింది. ఫుడ్ సెక్యూరిటీని నాశనం చేయడంలో, రూ. 160 లక్షల కోట్ల అప్పులు చేయడంలో, సెస్సుల రూపంలో అడ్డగోలుగా పన్నులు వేయడంలో, సిలిండర్ ధరలు పెంచడంలో, పసి పిల్లలు తాగే పాలమీద కూడా జీఎస్టీ విధించడంలో,ప్రజాస్వామికంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూలగొట్టడం లో, ప్రతిపక్షాలపై ఈడీ, సీబీఐ దాడులు చేయించడంలో, రాజ్యాంగ వ్యవస్థల విశ్వసనీయతను కాలరాయ డంలో, ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడంలో, అదానీ ఆస్తులు పెంచడంలో, మతపిచ్చి మంటలు రేపడంలో బీజేపీ ప్రభుత్వం సక్సెస్ అయిందని హరీశ్‌రావు చురకలంటించారు. బిజెపి పాలకుల ఇది అమృత్ కాలమైతే.. దేశ ప్రజలకు మాత్రం కనీసం తాగునీరు దొరకని ఆపద కాలమని మంత్రి హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథ పథకంతో దేశం ముందు ఓ మోడల్‌ను పెట్టింది. దీన్ని చూసి కూడా మిగతా రాష్ట్రాలు ఎందుకు చేయలేకపోతున్నయ్. నిధులు లేకనా? నీళ్లు లేకనా? అసలు విషయం ప్రజల పట్ల ప్రేమ, మమకారం లేకపోవడం ఏ రాష్ట్రంలో తెలంగాణ తరహాలో పథకాలు అమలుకావడం లేదన్నారు.



# పలువురు డిఎస్పీలకు స్థానచలనం

## ప్రమోషన్లు ఇస్తూ బదిలీలు

హైదరాబాద్, ఫిబ్రవరి 8 (సమసమాజం): తెలంగాణ ప్రభుత్వం 16 మంది డీఎస్పీలను బదిలీ చేసింది. ఇందులో చాలామంది డీఎస్పీలకు ఏసీపీ స్థాయి హోదా దక్కింది. మహబుబాబాద్ డీఎస్పీ పి. సదయ్యకు బెల్లంపల్లి ఏసీపీగా, రాచకొండలో ఏసీపీగా ఉన్న ఎస్‌వీ హరికృష్ణను ఎల్‌బీ నగర్ ఏసీపీగా, సైబర్‌క్రైమ్స్‌లో ఏసీపీగా ఉన్న ఎం. కిరణ్‌కుమార్‌ని నిజమాబాద్ టౌన్ ఏసీపీగా బదిలీ చేశారు. బదిలీ చేసిన డీఎస్పీలు..తక్షణమే తాము పని చేస్తున్న స్థానాల నుంచి రిలీవ్ కావాలని డీజీపీ అంజినీ కుమార్ ఆదేశించారు. వెంటనే నియమించిన స్థానాల్లో రిపోర్ట్ చేయాలని సూచించారు. మహబూబాబాద్ డిఎస్పీగా ఉన్న సాదయ్యను బెల్లంపల్లి, రామగుండం ఏసీపీగా బదిలీ చేశారు. రాచకొండ కమిషనరేట్‌లో సైబర్ క్రైమ్స్ డిఎస్పీగా పని చేస్తున్న హరికృష్ణను రాచకొండ కమిషనరేట్ లోని ఎల్బీ నగర్ ఎసిపిగా ట్రాన్స్ ఫర్ చేశారు. నిజామాబాద్ టాస్క్ ఫోర్స్ డిఎస్పీ కిరణ్ కుమార్ ను నిజామాబాద్ లా అండ్ ఆర్డర్ విభాగం ఎసిపిగాబదిలీ చేశారు. నిజామాబాద్ లా అండ్ ఆర్డర్ విభాగం ఏసీపీగా చేసిన వెంకటేశ్వర్లును డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. రాచకొండ కమిషనరేట్ సెల్ డిఎస్పి సంజయ్ కుమార్‌ను హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని సైఫాబాద్ ఎసిపిగా నియమించారు. సైఫాబాద్‌లో పని చేస్తున్న వేణుగోపాల్ రెడ్డిని డీజీపీ ఆఫీసులో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. శ్రీధర్‌ను బంజారా హిల్స్ ఎసిపిగా నియమించారు. సుదర్శన్‌ను డీజీపీ ఆఫీసులో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. కొంపల్లి లో పనిచేస్తున్న సుబ్బయ్యను జుబ్లీహిల్స్ ఏసీపీగా బదిలీ చేశారు. డీజీపీ ఆఫీసులో వెయిటింగ్‌లో ఉన్న దురా వెంకట్ రెడ్డిని మేడ్చల్ ట్రాఫిక్ ట్రాన్స్‌ఫర్ చేశారు. జగిత్యాల డీసీఆర్బీ ఫంక్షనల్ వెర్టికల్స్ గా పని చేస్తున్న బొజ్జా రామానుజంను ఖమ్మం జిల్లా సత్తుపల్లికి బదిలీ చేశారు. హైదరాబాద్ ఇంటెలిజెన్స్ విభాగంలో ఉన్న కస్తూరి శ్రీనివాస్‌ను హైదరాబాద్ నగర పరిధిలో కొత్తగా ఏర్పాటు చేసిన అంబర్ పేట కు బదిలీ చేశారు. రాజన్న -సిరిసిల్ల డీసీఆర్బీ ఫంక్షనల్ వెర్టికల్స్ ఆ÷ూఖగా పని చేస్తున్న బోనాలా క్రుష్ణను వరంగల్ లా అండ్ ఆర్డర్ కు ట్రాన్స్ ఫర్ చేశారు. వరంగల్ లా అండ్ ఆర్డర్ లో పని చేసిన ఐ. గిరిని.. డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. అయితే రాచకొండ కమిషనరేట్ పరిధిలో యాదాద్రి డిఎస్పీగా పని చేస్తున్న ఐ. నర్సింహారెడ్డిని మాత్రం మార్చలేదు. భువనగిరి-రాచకొండ ట్రాఫిక్ సైదులును రాచకొండ కమిషనరేట్ యాదగిరిగుట్టకు బదిలీ చేశారు.

# నేటినుంచి బోర్డర్-గవాస్కర్ టెస్ట్

## నాగపూర్ వేదికగా ఇరు జట్ల పోటీ



ముంబై,ఫిబ్రవరి8(ఆర్ఎన్ఎ): నాగ్‌పూర్ వేదికగా భారత్, ఆసీస్ జట్ల మధ్య గురువారం నుంచి బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ మొదలు కానుంది. దీంతో ఇరుజట్ల కెప్టెన్లు రోహిత్ శర్మ, పాట్ కమిన్స్ ట్రోఫీని అవిష్కరించి ఫోటోలకు ఫోజులిచ్చారు. ఇక మోకాలి శస్త్రచికిత్స వల్ల సుదీర్ఘ విరామం తీసుకున్న టీమిండియా స్టార్ బౌలర్ రవీంద్ర జడేజా జట్టులోకి రానున్నాడు. కొత్త టెస్ట్ జెర్సీతో ఉన్న ఫోటోను షేర్ చేసిన జడ్డూ .. 14 ఏళ్ల క్రితం ఇదేరోజున అంతర్జాతీయ జట్టులోకి అడుగుపెట్టినట్లుగా తెలిపాడు. 1996లో భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ మొదలైంది. ఇప్పటి వరకు ఇరు జట్ల మధ్య మొత్తం 15 సిరీస్‌లు జరగగా భారత్ 9, ఆసీస్ 5 సిరీస్‌ల్లో గెలుపొందాయి. ఓ సిరీస్ డ్రాగా ముగిసింది. చివరిగా నిర్వహించిన మూడు ట్రోఫీల్లోనూ టీమ్ఇండియానే గెలుపొందింది. భారత్‌లో బోర్డర్-గావస్కర్ ట్రోఫీని 8 సార్లు నిర్వహించగా.. ఆసీస్ ఒక్కసారి మాత్రమే (2004/05) విజేతగా నిలిచింది.

# విశ్వాసం కోల్పోయే సమయం కాదు

## విశ్వాసాన్ని పట్టుకునే సమయం

## చర్చగా మారిన సానియా మీర్జా ట్వీట్




న్యూఢిల్లీ,ఫిబ్రవరి8(ఆర్ఎన్ఎ): భారత టెన్నిస్ స్టార్ సానియామీర్జా తన భర్త, పాక్ క్రికెటర్ షోయబ్ మాలిక్‌తో విడిపోతున్నారనే వార్తలకు తాజాగా ఆమె తన ఇన్‌స్టాగ్రాంలో పెట్టిన సందేశం ఆజ్యం పోసినట్లయింది. భర్త షోయబ్ మాలిక్‌తో విడిపోతున్నారనే పుకార్ల మధ్య టెన్నిస్ స్టార్ సానియా సోషల్ మీడియాలో క్రిప్టిక్ సందేశాన్ని పోస్ట్ చేశారు. సానియా మీర్జా గత నెలలో తన చివరి గ్రాండ్ స్లామ్ మ్యాచ్ ఆడారు. తన భాగస్వామి రోహన్ బోపన్నతో కలిసి ఆస్ట్రేలియన్ ఓపెన్ 2023 మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్‌కు చేరుకున్నారు. సానియామీర్జా తన ఫోటోను ఇన్‌స్టాగ్రాంలో పోస్ట్ చేస్తూ ఇది విశ్వాసం కోల్పోయే సమయం కాదు, విశ్వాసాన్ని పట్టుకునే సమయం అని పేర్కొన్నారు., సానియా మీర్జా, ఆమె అమెరికన్ భాగస్వామి బెథానీ మాటెక్-సాండ్స్ అబుదాబి ఓపెన్ మొదటి రౌండ్‌లో కిర్‌స్టెన్ ఫ్లిప్‌కెన్స్, లారా సీగెమండ్ జోడీపై వరుస సెట్‌ల తేడాతో ఓటమి పాలయ్యారు. నిమిషాల పాటు జరిగిన మ్యాచ్‌లో సానియా-బెథానీ జోడీ 3-6, 4-6తో బెల్జియం-జర్మన్ ప్రత్యర్థుల చేతిలో ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించింది.ఆరుసార్లు గ్రాండ్‌స్లామ్ విజేత అయిన సానియామీర్జా ఫిబ్రవరి 19న ప్రారంభమయ్యే దుబాయ్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్స్‌లో ఆడి ప్రొఫెషనల్ టెన్నిస్ నుంచి రిటైర్ కాబోతున్నారు. 2009వ సంవత్సరం నుంచి 2016 వరకు సానియా మీర్జా ఆరు గ్రాండ్ స్లామ్ డబుల్స్ టైటిళ్లను గెలుచుకుంది. మహిళల డబుల్స్ , మిక్స్‌డ్ డబుల్స్‌లో ఒక్కొక్కటి మూడు. 2015లో, ఆమె మహిళల డబుల్స్ ర్యాంకింగ్‌లో ప్రపంచ నంబర్ వన్ కూడా అయ్యారు.

# పిచ్‌పై విమర్శలు మాని మ్యాచ్‌పై దృష్టి పెట్టండి

## ఘాటుగా స్పందించిన రోహిత్ శర్మ




ముంబై,ఫిబ్రవరి8(ఆర్ఎన్ఎ): భారత్, ఆసీస్ మధ్య రేపటి నుంచి బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ మొదలుకానుంది. నాగ్‌పూర్‌లో తొలి టెస్టు జరగనుంది. అయితే మ్యాచ్ మొదలు కాకముందే నాగపూర్ పిచ్ పై ఆస్ట్రేలియా మాజీలు, అక్కడి మీడియా ఆరోపణలు చేశాయి. భారత్ తమకు అనుకూలంగా పిచ్‌ను మార్చుకుంటు న్నాయంటూ అక్కసు వెళ్లగక్కారు. అయితే బుధవారం మీడియాలో మాట్లాడిన టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ఈ ఆరోపణలను కొట్టిపారేశాడు. పిచ్ పై కాకుండా మ్యాచ్ పై దృష్టి పెట్టాలని సూచించాడు. మ్యాచ్ ఆడే 22 మంది ఆటగాళ్లు అద్భుతమైన ఆటగాళ్లే అని బదులిచ్చాడు. పిచ్ స్పిన్నర్లకు సహకరిస్తుందని..ఈ పిచ్ పై స్ట్రయిక్ రేట్ రొటేట్ చేస్తూ ఆడటం ఎంతో ముఖ్యమని అన్నారు.

# పంత్ కనిపిస్తే చెంప ఛెళ్లుమనిపిస్తా

## కీలక సమయంలో ఆటకు దూరం కావడంతో కపిల్ ఆవేదన

న్యూఢిల్లీ,ఫిబ్రవరి8(ఆర్ఎన్ఎ):ఇటీవల కారు ప్రమాదంలో గాయపడ్డ టీమిండియా క్రికెటర్ రిషబ్ పంత్ ఇంకా ముంబైలోని ఓ ఆస్పత్రిలోనే చికిత్స పొందుతున్నాడు. పూర్తిగా కోలుకోవడానికి దాదాపు ఆరు నెలల సమయం పట్టే అవకాశముంది. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ దిగ్గజ ఆటగాడు కపిల్ దేవ్ పంత్ పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. పంత్‌ను కొట్టాలనుందని అన్నాడు. గాయాలతో పంత్ దూరం కావడంతో టీమిండియాకు సవాల్ గా మారింది. టీమిండియా బోర్డర్ గవాస్కర్ సిరీస్‌తో పాటు వన్డే ప్రపంచ కప్ ఆడనుంది. పంత్ లేకపోవడంతో టీమిండియా కాంబినేషన్ పెద్ద సవాల్ గామారింది. ఈ నేపథ్యంలో పంత్ పూర్తిగా కోలుకుని వచ్చాకి ఇలాంటి తప్పిదాలు చేయొద్దని అతని చెంపదెబ్బ కొడతానని కపిల్ దేవ్ వ్యాఖ్యానించాడు. రిషభ్ పంత్ అంటే తనకెంతో ఇష్టమని చెప్పాడు. పంత్ లేకపోవడంతో టీమిండియాలో గందరగోళం నెలకొందని తెలిపాడు. అందుకే జాగ్రత్తగా ఉండాలని పంత్ ను మందలిస్తా అని కపిల్ దేవ్ చెప్పుకొచ్చారు.



# ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్

## ఓవల్ వేదికగా జూన్ 7 నుంచి ఫైనల్ మ్యాచ్

న్యూఢిల్లీ,ఫిబ్రవరి8(ఆర్ఎన్ఎ):ప్రతిష్టాత్మక ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2021-23 రెండో ఎడిషన్ ఫైనల్ మ్యాచ్‌కి తేదీలు ఖరారు అయ్యాయి. లండన్‌లోని ఓవల్ వేదికగా జూన్ 7వ తేదీ నుంచి డబ్ల్యూటీసీ ఫైనల్ మ్యాచ్ ప్రారంభంకానుందని ఐసీసీ తెలిపింది. అలాగే మ్యాచ్ రద్దయితే జూన్ 12ను రిజర్వ్‌డేగా ప్రకటించింది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ మొదటి ఎడిషన్‌ను న్యూజిలాండ్ గెలిచిన విషయం తెలిసిందే. ఈ మ్యాచ్‌లో భారత్‌పై ఎనిమిది వికెట్ల తేడాతో న్యూజిలాండ్ ఫైనల్లో విజయం సాధించింది. అయితే ప్రస్తుతం 75.56 విన్నింగ్ పర్సెంటేజ్‌తో డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో టాప్‌లో ఆస్ట్రేలియా ఉండగా 58.93 శాతం విజయాలతో టీమిండియా రెండో స్థానంలో ఉంది. కాగా.. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియా 4-0 తేడాతో ఓడిపోతే మాత్రం సీన్ మారిపోయే అవకాశం ఉంది. అలాకాకుండా భారత్ కనీసం 2 విజయాలు అందుకున్నా, ఆస్ట్రేలియాతో కలిసి డబ్ల్యూటీసీ ఫైనల్‌కి అర్హత సాధిస్తుంది.



---





## త్వరలోనే సినిమా ప్రమోషన్స్

ఒకప్పుడు వరుస హిట్లతో చెలరేగిపోయినా నాని.. ఈ మధ్య కాస్త డల్ అయ్యాడు. గత రెండుమూడేళ్లుగా నాని నుంచి ఆశించిన స్థాయి సినిమాలు రావడంలేదు. దాంతో నాని అభిమానులు ఆయన కంబ్యాక్ కోసం ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో నాని కూడా తన కంఫర్ట్ జానర్ నుంచి బయటకు వచ్చి దసరా అనే అవుట్ అవుట్ మాస్ కమర్షియల్ సినిమాతో ప్రేక్షకులు మెప్పు పొందడానికి ముస్తాబవు తున్నాడు. శ్రీకాంత్ ఓదెలా దర్శకత్వం వహించిన ఈ సినిమా మార్చి 30న రిలీజ్ కాబోతుంది. ఈ క్రమంలో చిత్రబృందం ఇప్పటి నుండే ప్రమోషన్‌లను మొదలు పెట్టాలని నిర్ణయించుకున్నారు. ఇప్పటికే మేకర్స్ రిలీజ్ చేసిన ఫస్ట్‌లుక్ పోస్టర్ నుంచి ఇటీవలే రిలీజైన టీజర్ వరకు ప్రతీది అంతకంతకూ అంచనాలు పెంచుకంటూనే వస్తున్నాయి. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన మరో అప్‌డేట్ త్వరలోనే రానున్నట్లు తెలుస్తుంది. వాలైంటైన్స్ డే సందర్భంగా ఈ సినిమాలోని ఓ లవ్‌ట్రాక్‌ను రిలీజ్ చేయాలని మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నట్లు సమాచారం. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన రానుంది. ఇప్పటికే మేకర్స్ విడుదల చేసిన ధూమ్ ధామ్ దోస్తాన్ పాటకు విపరీతమైన రెస్పాన్స్ వచ్చింది. సంతోష్ నారాయణ్ ఈ సినిమాకు స్వరాలు సమకూర్చాడు. అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన దసరా సినిమాలో నానికి జోడీగా కీర్తిసురేష్ నటిస్తుంది. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రూపొందిన ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ కానుంది. ఇక ఇప్పటికే ఈ సినిమాకు రికార్డు స్థాయిలో బిజినెస్ జరిగిందని సమాచారం. టాలీవుడ్‌లో వినిపిస్తున్న లెక్కల ప్రకారం దసరా సినిమాకు అన్ని హక్కులకు కలిపి రూ.80 కోట్ల వరకు బిజినెస్ జరిగింది. ఇక ఈ సినిమా బ్జడెట్ రూ.65 కోట్లు ఈ లెక్కన చూసుకుంటే నిర్మాతలు ఆల్రెడీ రూ.15 కోట్ల ప్రాఫిట్‌లో ఉన్నట్టే. ఇక నాని మొదటి సారి ఫుల్ లెంగ్త్ ఊరమాస్ క్యారెక్టర్ చేస్తుండటంతో అభిమానుల్లోనే కాదు ప్రేక్షకుల్లో కూడా విపరీతమైన ఆసక్తి నెలకొంది.




# అమిగోస్‌తో వస్తున్న కళ్యాణ్ రామ్

నందమూరి హీరో కల్యాణ్ రామ్ హీరోగా వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా బింబిసార. గతేడాది ఆగస్టులో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ఇప్పుడా ఆ సక్సెస్ ఇచ్చిన జోష్ తో మరో రెండు రోజుల్లో అమిగోస్ తో కళ్యాణ్ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈ క్రమంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన ప్రస్తుతం తాను చేస్తున్న మిగతా సినిమాల గురించి అప్డేట్స్ ఇచ్చారు. తాను నవీన్ మేడారం దర్శకత్వంలో నటిస్తున్న డెవిల్ చిత్రం షూటింగ్ దాదాపుగా 70 శాతం పూర్తయిందని చెప్పారు. త్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తానని చెప్పారు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాకు సంబంధించిన టైటిల్ ఫస్ట్లుక్ ఇప్పటికే విడుదలై ఆకట్టుకున్నాయి . చారిత్రక నేపథ్యంలో సాగే ఈ కథకి ది బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్ అనేది ఉపశీర్షిక. 1945 నాటి కాలానికి సంబంధించిన కొన్ని పరిణామాల్ని ఈ చిత్రంలో చూపించనున్నారు. ఈ సినిమాకి శ్రీకాంత్ విస్సా కథ అందిస్తున్నారు. హర్ష వర్ధన్ రామేశ్వర్ స్వరాలు సమకూరుస్తున్నారు. అభిషేక్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఇక బింబిసార 2 గురించి కళ్యాణ్ రామ్ మాట్లాడుతూ.. త్వరలోనే దర్శకుడు వశిష్ట తాను కలిసి సీక్వెల్ ను సెట్స్ పైకి తీసుకెళ్తామని చెప్పారు. దాదాపుగా ఈ ఏడాది చివర్లో షూటింగ్ ప్రారంభ మవుతుందని స్పష్టతని ఇచ్చారు. కాగా త్రిగర్తల సామ్రాజ్యం నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రంలో కల్యాణ్ రెండు విభిన్న పాత్రలు పోషించారు. సంయుక్త మేనన్ కేథరిన్ కథానాయికలుగా నటించారు. కల్యాణ్ రామ్ కెరీర్లోనే భారీ బ్జడెట్తో తెరకెక్కిన ఈ సినిమా విడుదలైన అన్ని సెంటర్లలోనూ మంచి వసూళ్లు సాధించింది. పలువురు సినీ ప్రముఖులూ సోషల్ మీడియా వేదికగా ఈ చిత్ర బృందాన్ని కొనియాడారు. ఇక కల్యాణామ్ త్రిపాత్రాభినయం చేసిన చిత్రం అమిగోస్. రాజేంద్రరెడ్డి తెరకెక్కించారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించింది. ఆషికా రంగనాథన్ కథానాయిక. ఈ నెల 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనిపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలే ఉన్నాయి. ఈ సందర్భంగా ఇటీవలే ఆదివారం ప్రీ రిలీజ్ వేడుక నిర్వహించారు. ఎన్టీఆర్ ముఖ్య అతిథిగా హాజరై సందడి చేశారు. మరి ఈ చిత్రం ఎంతమేరకు సక్సెస్ అవుతుందో చూడాలి.




# హెబ్బులిగా వస్తున్న సుదీప్

సుదీప్‌కి తెలుగులోనూ మంచి ఫాలోయింగ్ ఉంది. ఆయన నటించిన పలు కన్నడ సినిమాలు తెలుగులోనూ విడుదలయ్యాయి. కిందటేడాది 'విక్రాంత్ రోణ' మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చిన సుదీప్.. త్వరలో 'హెబ్బులి' అనే మరో చిత్రంతో రాబోతున్నాడు. అమలాపాల్ హీరోయిన్. నిర్మాత సి.సుబ్రహ్మణ్యం తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ 'ఆల్రెడీ కన్నడలో విడుదలైన 'హెబ్బులి' సూపర్ కలెక్షన్లు సాధించింది. తెలుగులోనూ సక్సెస్ అవుతుందనే నమ్మకం ఉంది' అని చెప్పారు. డిస్ట్రిబ్యూటర్ బాపిరాజు మాట్లాడుతూ 'సుదీప్ గత చిత్రం 'విక్రాంత్ రోణ' కంటే ఇది పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నా. ఫిబ్రవరి 25న తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్నాం' అన్నారు. నిర్మాతలు సి.కళ్యాణ్, ప్రసన్నకుమార్ తదితరులు సినిమా సక్సెస్ సాధించాలని విష్ చేశారు.



Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in